692) గుండక్రియ

ప॥ ఇదిగా దదిగా దిన్నియు నింతే। పదిబది హరి నీపదమే నిజము॥

చ॥ సురలకు నసురలు చూపట్టు రాజులు। అరసి కనగ గతమగువారె।
సిరుల వీరి గొలిచెద మంటే మఱి। కెరలి పరుల రక్షింపగగలరా॥

చ॥ పదునాలుగవది బ్రహ్మలోకమును। కదిసి నీరమునుకలపాలము।
చెదరక యిక దమజేరినవారల। వుదుటున నిముడుక వుండగగలదా॥

చ॥ అచ్చుతుడవు నీయచ్యుతపద మది। యిచ్చట శ్రీవేంకటేశుడవు।
చొచ్చిరి నీశరణు శుకసనకాదులు। మచ్చిక నిదిగని మరిగితిమయ్యా॥